RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్
సంపుటి : 3, సంచిక : 136

మంగళవారం
ఏప్రిల్ 22, 2025

పేజీలు : 4
వెల : రూ.3-00



తాటి కల్లులో ఔషధాలు పుష్కలం!

4లో..

**వేద న్యూస్, హైదరాబాద్ ప్రత్యేక ప్రతినిధి :**



## అద్భుతమైన భవిష్యత్తును నిర్మిద్దాం..

### జపాన్ పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడుల ఆకర్షణలో మరొక మైలురాయి అధిగమించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. జపాన్‌లో జరిగిన వరల్డ్ ఎక్స్‌పో 2025 వేదికగా రాష్ట్ర పెట్టుబడి అవకాశాలను ప్రపంచానికి చాటి చెప్పారు. ఒసాకాలో జరిగిన ప్రతిష్ఠాత్మక ఎక్స్‌పో 2025లో ముఖ్యమంత్రి సారథ్యంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం భాగస్వామిగా పాల్గొన్నది అని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ రంగాలకు చెందిన వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలతో విడివిడిగా సమావేశమయ్యారు. పెట్టుబడులకు రాష్ట్రంలో ఉన్న అపార అవకాశాలను వారితో సుదీర్ఘంగా చర్చించారు. ఈ వేదిక ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ, వరల్డ్ ఎక్స్‌పో 2025లో భారతదేశం నుంచి మొట్టమొదటిగా పాల్గొన్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందన్నారు. తెలంగాణకు గర్వకారణమని పేర్కొన్నారు. తెలంగాణ–జపాన్ మధ్య ఉన్న చారిత్రక స్నేహబంధాన్ని దీర్ఘకాలిక భాగస్వామ్యంగా తీర్చిదిద్దుకుందామని పిలుపునిచ్చారు. కొత్త ఆవిష్కరణలతో భవిష్యత్తు ప్రణాళికలను రూపుదిద్దుకునే దిశగా కలిసి పనిచేయాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. సులభతర పారిశ్రామిక విధానం, స్థిరమైన పాలన, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు తెలంగాణకు పెట్టుబడులకు ఆకర్షణగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. "హైదరాబాద్‌కు రండి, మీ ఉత్పత్తులు ఇక్కడ తయారు చేయండి. భారత మార్కెట్‌తో పాటు ప్రపంచ దేశాలకు తెలంగాణను గమ్యస్థానంగా ఎంచుకోండి" అంటూ జపాన్ కంపెనీలను ఆహ్వానించారు. తెలంగాణ–జపాన్ మధ్య ఉన్న మంచి సంబంధాలను మరింత బలోపేతం చేస్తూ, ఒసాకా బేలో సూర్యోదయం లాంటి కొత్త అధ్యాయానికి ఇది నాంది కావచ్చని అభిప్రాయపడ్డారు. తెలంగాణ, ఒసాకా, అంతర్జాతీయంగా మిగతా భాగస్వాములతో కలసి అద్భుత భవిష్యత్తును నిర్మిద్దామని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో 30,000 ఎకరాల విస్తీర్ణంలో 'ఫ్యూచర్ సిటీ' నిర్మాణం జరుగుతోందని పేర్కొన్నారు. ఇది ఎకో, ఎనర్జీ, స్మార్ట్ మొబిలిటీ, సర్క్యులర్ ఎకానమీ కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ఇందులో భాగంగా జపాన్‌కు చెందిన మరుబెని కార్పొరేషన్‌తో కలిసి ఒక ఇండస్ట్రియల్ పార్క్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్ చుట్టూ 370 కిలోమీటర్ల పొడవైన రీజనల్ రింగ్ రోడ్ (రేడియల్ రోడ్లు, ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ ఆర్) మధ్య ఉన్న జోన్‌లో ఎలక్ట్రిక్ వాహనాలు, ఎనర్జీ స్టోరేజ్, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్లు, ఏరోస్పేస్ పరిశ్రమలకు అనుకూల వాతావరణం ఉందని తెలిపారు. అంతర్జాతీయ ఎగుమతుల కోసం సమీప ఓడరేవుతో అనుసంధానించే డ్రై పోర్ట్‌ను తెలంగాణలో ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. మూసీ నది పునరుజ్జీవంలో భాగంగా నది పొడవునా 55 కిలోమీటర్ల అర్బన్ గ్రీన్ వే అభివృద్ధికి జపాన్ నగరాలైన టోక్యో, ఒసాకాల శ్రేష్ఠమైన అనుభవాల నుంచి నేర్చుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ తెలంగాణ ఇప్పటికే ఐటీ, బయోటెక్నాలజీ రంగాల్లో ప్రత్యేక గుర్తింపు సాధించిందని గుర్తు చేశారు. ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్ రంగాల్లో పెట్టుబడులకు అనువైన వాతావరణం రాష్ట్రంలో నెలకొన్నదని వివరించారు. పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ మాట్లాడుతూ నైపుణ్యాల శిక్షణతో పాటు నాణ్యత, క్రమశిక్షణకు అద్దం పట్టేలా 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ'ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. ఇది ఉపాధి, వ్యాపార అవకాశాలను రెట్టింపు చేస్తుందన్నారు.



## ఒసాకాలో ఎక్స్‌పోలో తెలంగాణ పెవిలియన్ ప్రారంభం

**వేద న్యూస్, హైదరాబాద్ ప్రత్యేక ప్రతినిధి :**

జపాన్‌లోని ఒసాకాలో జరుగుతున్న ప్రతిష్ఠాత్మక ఒసాకా ఎక్స్‌పోలో తెలంగాణ పెవిలియన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి ప్రారంభించారు. ఎక్స్పోలోని భారత పెవిలియన్‌లో తెలంగాణ జోన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందన్నారు.ప్రతి ఐదేళ్లకు ఒసాకా ఎక్స్పోను నిర్వహిస్తారని తెలిపారు. ఒసాకా ఎక్స్ పోలో లో పాల్గొన్న భారతదేశంలోని తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలవడం విశేషం అన్నారు.ఒసాకా ఎక్స్పో వేదికపై తెలంగాణ తన వైవిధ్యమైన సంస్కృతి, అభివృద్ధి చెందుతున్న పారిశ్రామిక అనుకూల వాతావరణం, సాంప్రదాయ కళలు, పర్యాటక ఆకర్షణలను ప్రపంచవ్యాప్తంగా వచ్చే సందర్శకులకు ప్రదర్శించనుందని చెప్పారు. తెలంగాణ పెవిలియన్‌లో రాష్ట్ర సాంకేతిక పురోగతి, సాంస్కృతిక వారసత్వం, పర్యాటక సంపదను ప్రతిబింబించే ప్రదర్శనలను ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. ఈ వేదిక ద్వారా అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడంతోపాటు, సాంస్కృతిక సహకారాన్ని పెంపొందించే దిశగా తెలంగాణ అడుగులు వేస్తుందన్నారు.




## భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం

**వేద న్యూస్, శాయంపేట :**

రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం కోసం భూ భారతి చట్టం ఉపయోగపడుతుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో భూ భారతి చట్టంపై అవగాహన కల్పించేందుకు రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టానికి సంబంధించిన అంశాలు మార్గదర్శకాలపై వీడియో సందేశాన్ని ప్రదర్శించారు. మార్గదర్శకాల పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆర్డీవో నారాయణ చదివి వినిపించారు. నూతన చట్టం భూ సమస్యల గురించి ఆయా గ్రామాల రైతులు, ప్రజల అభిప్రాయాలను వెల్లడించారు. మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు అడిగిన భూ సమస్యలపై కలెక్టర్ ప్రాధాన్య స్థానిక తహసిల్దార్ కలవల సత్యనారాయణ సమాధానం ఇచ్చారు. అనంతరం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ఒక్క పైసా ఖర్చు లేకుండా ఈ చట్టం ద్వారా నిజమైన రైతులకు, ప్రజలకు భూహక్కులు లభిస్తాయి అన్నారు. ప్రభుత్వ భూములు చెరువులు ఆక్రమిస్తే ఈ చట్టం కాపాడుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చారని తెలిపారు. హనుమ కొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భూభారతి చట్టం మార్గదర్శకాలను ప్రజలకు తెలియజేసేందుకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూ భారతి చట్టంలో భూముల సమస్యల పరిష్కారం కోసం కొత్త రూల్స్ వచ్చాయన్నారు. రైతులు, ప్రజలు భూ భారతిలోని అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఫణి చంద్ర,మండల వ్యవసాయ అధికారి గంగా జమున, డిప్యూటీ తహసిల్దార్ ప్రభావతి, ఎంపీ ఓ రంజిత్ కుమార్, ఆర్ఐలు డి.రమేష్, ఎం.రమేష్, మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్, నాయకులు చల్ల చక్రపాణి, బాసాని చంద్రప్రకాష్, పోలేపల్లి శ్రీనివాసరెడ్డి, కొమ్మల భాస్కర్,చిందం రవి, బాసాని మార్కండేయ, వలిహైదర్, బాసాని రవి, వరదరాజు, కట్టయ్య , ఐఎన్‌టియు సి మండల అధ్యక్షుడు మారపల్లి రాజేందర్ పాల్గొన్నారు.

## భూ భారతితో భూముల సమస్యల పరిష్కారం

■ కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్

**వేద న్యూస్, కోదాడ :**

సూర్యాపేట అనంతగిరి మండలంలో భూముల సమస్యల పరిష్కారం కోసమే భూభారతి చట్టం ప్రభుత్వం ప్రవేశపెట్టిందని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్ అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం శాంతి నగర్ గ్రామం (ఎస్ డబ్ల్యూసీ గోడౌన్) ఏర్పాటు చేసిన భూభారతి చట్టంపై అవగాహన సదస్సుకు కలెక్టరు ముఖ్య అతిథిగా హాజరైనారు.ముందుగా ఆర్డీవో సూర్యనారాయణ కలెక్టర్ సమక్షంలో రైతులకు భూభారతి చట్టం విధివిధానాల పై ప్రొజెక్టర్ ద్వారా రైతులకు వివరించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నో విధాలుగా ఆలోచించి ధరణిలోని సమస్యలను తొలగించి భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టిందని దీని వలన ప్రతి ఒక్కరి భూ సమస్యలకు పరిష్కారం కలుగుతుందని అన్నారు. ధరణిలో సమస్యలను దాని వల్ల నష్టపోయిన వారికి మేలు చేయాలనే సదుద్దేశ్యంతో ప్రభుత్వం ఎంతో కృషి చేసి ఈ చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. అనంతగిరి మండల రైతులు ఈ భూభారతి చట్టం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనుభవం కలిగిన రిటైర్ ఉద్యోగులు నిపుణులు ఎంతో మందితో చర్చించి ప్రభుత్వం ఈ చట్టాన్ని రూపొందిందన్నారు.

ధరణిలో రెవెన్యూ అధికారులకు ఎలాంటి అధికారాలు హక్కులు లేకుండా ప్రతి సమస్యకు కోర్టుకు వెళ్లవలసి ఉండేదని ప్రతి ఒక్కరు కోర్టుకు వెళ్లలేనందున అధిక సంఖ్యలో సమస్యలు మిగిలిపోయాయని కలెక్టరు తెలిపారు. కోర్టులకు వెళ్లకుండా రెవెన్యూ అధికారులు సమస్యలను పరిష్కరించే విధంగా భూ భారతి చట్టంలో తహశీల్దారు స్థాయి నుండి సీసీఎల్ఏ స్థాయి వరకు సమస్యలను పరిష్కరించే వెసలుబాటు కల్పిస్తామన్నారు.



ధరణిలో భూ కొనుగోలు అమ్మకాలే కాకుండా భూరికార్డులలో పేర్ల మార్పులకు కూడా చాలా ఇబ్బంది కలిగిందని అన్నారు. ధరణిలో నష్టపోయినవారు ఇప్పటికి కొత మందికి న్యాయం జరగలేదని భూ భారతి చట్టం ద్వారా భవిష్యత్తులో కూడా ఎలాంటి సమస్యలు రాకుండా పకడ్బందీగా ఈ చట్టం ఉపయోగపడుతుందన్నారు.ఈ భూధార్ విజయవంతమైతే భవిష్యత్తు తరాలకు ఎలాంటి భూ ఆక్రమణ సమస్యలు ఉండబోవన్నారు. ఈ చట్టం ద్వారా భూముల రికార్డులో తప్పుల సవరణకు అవకాశం కల్పించబడినదని.భూమి రిజిస్ట్రేషన్ మ్యూట్యుషన్కు ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాపు తయారు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. భూభారతి 2025 చట్టంలో 23 సెక్షన్లు 18 నిబంధనలు ఉన్నాయని తెలిపారు. ఈ అవగాహన సదస్సు కార్యక్రమంలో ఎమ్మార్వో హిమబిందు, మండల ఇన్చార్జి శ్రీనివాసు, నాయకులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి,బుర్ర పుల్లారెడ్డి, గునుకుల గోపాల్ రెడ్డి,బద్దం కృష్ణారెడ్డి, బాబు నాయక్, దేగ కొండయ్య,ఉమా స్వరూప రెడ్డి వివిధ గ్రామాల రైతులు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు అన్నారు.



## భూ సర్వే కోసం రూ.26 వేలు లంచం!

**వేద న్యూస్, జనగామ :**

జనగామ జిల్లాలో ఏసీబీ దాడులు కలకలం సృష్టించాయి. జిల్లాలోని చిల్పూర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ఏసీబీ దాడులు చేయగా ఆర్ ఐ వినయ్ కుమార్ లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు. భూ సర్వే కోసం డబ్బులు డిమాండ్ చేయగా బాధితులు సోమవారం రూ.26 వేలు ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెండ్‌గా పట్టుకున్నారు. అనంతరం ఆర్ఐని అరెస్ట్ చేసి కోర్టుకు తరలించనున్నట్లు అధికారులు తెలిపారు. ఇదిలా ఉంటే ఇటీవలే జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్‌లో సబ్ రిజిస్ట్రార్ ఏసీబీకి చిక్కిన విషయం తెలిసిందే. తాజాగా చిల్పూర్ మండల కేంద్రంలో ఏసీబీ దాడులు జరగడంతో తీవ్ర చర్చగా మారింది.

## జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలి



**వేద న్యూస్, వరంగల్ టౌన్:**

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధనకై వరంగల్ తూర్పు వర్కింగ్ జర్నలిస్టులు చేపట్టిన నిరహార దీక్ష సోమవారానికి 8వ రోజుకి చేరుకుంది.కాగా ఈ దీక్ష శిబిరాన్ని టీడీపీ పార్టీ తెలంగాణ రాష్ట్ర సెక్రెటరీ చిలువేరు రవీందర్, అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ,బొమ్మల కట్టయ్య కుమారుడు అంబేద్కర్‌లు సంఘీభావం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ జర్నలిస్టులు పోరాడుతున్న న్యాయ పోరాటానికి తమ మద్దతు ఎప్పటికీ ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులను ఎందుకు పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేర్చాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన జర్నలిస్టులకు తక్షణమే అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పు వర్కింగ్ జర్నలిస్టులు, పలు సంఘాల నాయకులు, సామాజిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంబులెన్స్ సిబ్బందికి రూమ్ వసతి కల్పించాలి

**వేద న్యూస్, శాయంపేట :**



శాయంపేట ఎంపీడీవో ఆఫీసులో సూపరిండెంట్ బి.సులోచనకు శాయంపేట మండల తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా హనుమకొండ జిల్లా కార్యదర్శి వంగర సాంబయ్య వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య సెంటర్ పరిధిలో గత కొన్ని నెలల నుండి అంబులెన్స్ ఉంటునదని అంబులెన్స్ డ్రైవర్ ,ఆరోగ్య సాయకుడు ఇద్దరు ఉంటున్నట్లు

మిగతా 4వ పేజీలో..

వేద న్యూస్

మంగళవారం, ఏప్రిల్ 22, 2025

## అజీమ్ ప్రేమ్ జీ విశ్వవిద్యాలయం లో సీటు సాధించిన కోదాడ విద్యార్థి

**వేద న్యూస్, కోదాడ :**



దేశవ్యాప్తంగా విద్య లో మాస్టర్స్ డిగ్రీ చదువుకు బెంగళూరు లోని అజీమ్ ప్రేమ్ జీ విశ్వవి ద్యాలయం ప్రముఖమైనది. విప్రో సంస్థ అధినేత అజీమ్ ప్రేమ్ జీ స్థాపించిన ప్రతిష్ఠాత్మకమైన ఈ యూనివర్సిటీ ఇది. ఈ యూనివర్సిటీ విద్య మీద వినూత్నమైన ప్రయోగాలు చేస్తూ ప్రపంచ వ్యాప్తంగా మన్ననలు పొందుతుంది. అజీమ్ ప్రేమ్ జీ యూనివర్సిటీ 2025-27 కు సంబంధించిన రెండు సంవత్సరాల మాస్టర్స్ డిగ్రీ కోసం నిర్వహించిన పరీక్షలో విద్య (ఎడ్యుకేషన్ ఇన్ మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్) విభాగంలో కోదాడ కు చెందిన ఉస్తాల ధనుష్ రెడ్డి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి సీటు సాధించాడు. ధనుష్ రెడ్డి కోదాడ తేజ విద్యాలయ ప్రిన్సిపాల్ రమాదేవి,డైరెక్టర్ సోమిరెడ్డిల కుమారుడు విద్య పట్ల ఆసక్తితో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో కాలేజీ ఆఫ్ ఎడ్యుకేషన్ లో బిఈడి పూర్తి చేయడం జరిగింది. పాఠశాల విద్యను జిడ్డు కృష్ణమూర్తి ఫౌండేషన్ ఆఫ్ ఇండియా (జెకెఎఫ్ఐ) పాఠశాలలో పూర్తి చేసి పూనే లోని మహింద్రా యునైటెడ్ వరల్డ్ కళాశాలలో ఐ.బి డిప్లమా సాధించాడు. ప్రస్తుతం ఎక్కువ మంది ఇంజనీరింగ్, మెడికల్ రంగాలను ఎంచుకుంటున్న తరుణంలో నా తల్లిదండ్రులు నాకు కల్పించిన స్వేచ్ఛాఆలోచన వలన మరియు తనకు చిన్నప్పటి నుండి విద్య పట్ల ఉన్న ఆసక్తితో ఎడ్యుకేషన్ రంగాన్ని ఎంచుకున్నానని ధనుష్ రెడ్డి తెలిపాడు. భవిష్యత్తులో విద్యారంగంలో మార్పులు తీసుకురావడానికి వినూత్నమైన విధానాలను అమలుపరచడానికి ధనుష్ కు అజీమ్ ప్రేమ్ జీ విశ్వవిద్యాలయం మంచి వేదికగా నిలుస్తుందని కేవలం (35) సీట్లున్న "విద్య" విభాగంలో మంచి ప్రయత్నం తో సీటు సాధించాడని తల్లిదండ్రులు ఆనందం వ్యక్తంచేశారు.

## ఘనంగా డాక్టర్ రఘు జన్మదిన వేడుకలు



**వేద న్యూస్, కోరుట్ల ప్రతినిధి :**

జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో బీజేపీ పార్టీ రాష్ట్ర నాయకులు, నిత్యసాయి ట్రస్ట్ అధినేత డాక్టర్ రఘు జన్మదిన సందర్భంగా బిజెపి శ్రేణులు కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. ప్రజలకు వైద్య సేవలో నిత్య సాయి ట్రస్ట్ ద్వారా ఎంతో అండదండగా నిలుస్తూ బిజెపి పార్టీకి ఎనలేని సేవలు చేస్తున్న డాక్టర్ రఘుకు పుట్టినరోజు సందర్భంగా పార్టీ నాయకులు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు, వడ్డే పెల్లి శ్రీనివాస్,బొడ్ల రమేష్, రుద్ర శ్రీనివాస్, పీసు రాజేందర్, బాయి లింగారెడ్డి, గుంటుక సదాశివ,సుకేందర్ గౌడ్,కొమ్ముల రాజ్ పాల్,ధోనీకెలా నవీన్, మిట్టపెల్లి కృష్ణ మూర్తి,నందు,ఇల్లేందుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకట్ రెడ్డి మృతదేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే



**వేద న్యూస్,మాడ్గులపల్లి:**

నాగార్జున సాగర్ నియోజకవర్గం మాడ్గులపల్లి మండలం గారకుంటపాలెం గ్రామానికి చెందిన గార్లపాటి వెంకట్ రెడ్డి ప్రమాదవశాత్తు ఆదివారం ప్రమాదవాషత్తు ద్విచక్ర వాహనం పైనుంచి కింద పడి దురదృష్టవశాత్తు మృతి చెందడం జరిగింది. స్థానిక నాయకులద్వారా విషయం తెలుసుకున్న మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు సోమవారం గారకుంటపాలెం గ్రామానికి చేరుకొని గార్లపాటి వెంకట్ రెడ్డి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ అభ్యాస్ విద్యాసంస్థల చైర్మన్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ వంగాల నిరంజన్ రెడ్డి, పండిత్ రెడ్డి,తోపాటు వెంకట్ రెడ్డి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా శ్రీ తిరుపతమ్మ దేవాలయం నిర్మాణం

**వేద న్యూస్, నల్లగొండ ప్రత్యేక ప్రతినిధి :**



వేములపల్లి మండల కేంద్రంలోని ఆమనగల్లు గ్రామంలో శ్రీ రామలింగేశ్వర దేవాలయం మాజీ చైర్మన్ వెంకటేష్ లక్ష్మి ఆధ్వర్యంలో శ్రీ తిరుపతమ్మ దేవాలయ నిర్మాణ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. సోమవారం ఉదయం దేవాలయ నిర్మాణ పనులను స్వయంగా ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ తిరుపతమ్మ దేవాలయం నిర్మాణం శరవేగంగా పూర్తి చేసే విధంగా కృషి చేస్తానన్నారు. దేవాలయ స్లాబ్ పనులను ఇప్పటికే పూర్తి చేశామని చెప్పారు. సామాన్యులకు అండగా ఉండడమే నా ధ్యేయమన్నారు. నేను సంపాదించిన డబ్బును ఎంతో కొంత పేదలకు పంచి పెట్టడంతో సంతృప్తి కలుగుతుందన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ "సేవా శిఖరం " వెంకటేష్ లక్ష్మి అని కొనియాడారు. గ్రామంలో ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి తన సహాయాన్ని అందించి ప్రజల మన్ననలను పొందుతున్నారు. ఆయన వెంట నాయకులు, గ్రామ ప్రజలు భక్తులు,ఉన్నారు.

## మృతుల కుటుంబాలకు బియ్యం అందజేత

### - తక్షణ సాయంగా అందజేసిన సబ్బని వెంకట్

**వేద న్యూస్, హుజూరాబాద్:**



హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలోని బోర్నపల్లి గ్రామానికి చెందిన కుత్తాడి జీవన్, కొలుగూరి కుమార్‌లు ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న ప్రముఖ సామాజికవేత్త, జెన్‌ప్యాక్ట్ గ్లోబల్ వైస్ ప్రెసిడెంట్ సబ్బని వెంకట్ వారి కుటుంబాలకు బియ్యం తన టీమ్ ద్వారా అందజేశారు. జీవన్ ఫ్యామిలీకి 50 కేజీలు, కుమార్ కుటుంబానికి 25 కిలోల చొప్పున బియ్యాన్ని సబ్బని వెంకట్ టీం సభ్యులు సోమవారం అందజేశారు. మృతుల కుటుంబాల ఇంటికి వెళ్లి వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించి.. రైస్ అందజేశారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జీవన్ ఫ్యామిలీకి, కుమార్ కుటుంబానికి తక్షణ సాయం కింద రైస్ అందజేయాలని సబ్బని వెంకట్ ఆదేశాల మేరకు తాము వారి ఇంటికెళ్లి బియ్యం మృతుల కుటుంబ సభ్యులకు ఇచ్చినట్టు సబ్బని వెంకట్ టీం మెంబర్స్ వెల్లడించారు.

## వ్యక్తిత్వ వికాసమే సామాజిక వికాసం

**వేద న్యూస్,నాగార్జునసాగర్/మిర్యాలగూడ ప్రతినిధి :**



రాష్ట్రంలో గత కొన్ని నెలలుగా పోలీసుల ఆత్మహత్యలు సంచలనం రేపుతున్నాయి. సాధారణ పౌరులు క్షనికావేశాలకు లోను కాకుండా,ఒకరిని చంపకుండా వారు ఆత్మహత్య చేసుకోకుండా రక్షించాల్సిన పోలీసులే ఒత్తిడిని తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇప్పుడున్న పరిస్థితులలో పోలీస్ సిబ్బందికి సెల్ఫ్ కాన్ఫిడెన్స్ పాజిటివ్ యాటిట్యూడ్ లాంటి ట్రైనింగ్ కార్యక్రమాలు ఎంతో అవసరం ఉంది. అలాంటి కార్యక్రమమే నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ సర్కిల్ పరిధిలోని సాగర్,తిరుమలగిరి సాగర్, పెద్దవూర పోలీస్ స్టేషన్ సిబ్బంది కి సాగర్ సిఐ శ్రీను నాయక్ సహకారంతో ఏకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో "ట్రైన్ యువర్ టంగ్" అనే వ్యక్తిత్వ వికాస కార్యక్రమన్ని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు విజయ్ జదుపతి చే సాగర్ పోలీస్ స్టేషన్ లోని మీటింగ్ హాల్ లో నిర్వహించడం జరిగినది. ట్రైనర్ విజయ్ పోలీస్ సిబ్బంది కి వివిధ వ్యక్తిత్వవికాస అంశాలగు పాజిటివ్ ఆటిట్యూడ్,కమ్యూనికేషన్,సెల్ఫ్ కాన్ఫిడెన్స్, బాడీ లాంగ్వేజ్ మొదలగు వాటి పైన సెమినార్ ఇచ్చి సిబ్బంది తో ఆక్టివిటీస్ చేయించడం జరిగినది. సిఐ శ్రీను నాయక్ సెమినార్ ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి వారి వృత్తిలో ఉత్తమ ప్రతిభ కనబర్చడానికి వ్యక్తిత్వ వికాసం ఎంతో అవసరం అని,సాగర్ నియోజకవర్గంలో నిరుపేద యువతకి,నిరుపేద వర్గాలకి, సామాజిక మార్పు కై ఎన్నో వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఏకే ఫౌండేషన్ చైర్మన్,హైకోర్టు అడ్వకేట్ కట్టెబోయిన అనిల్ కుమార్ యాదవ్ సేవలు అభినందనీయం అని కొనియాడారు. ఏకే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్ మాట్లాడుతూ వృత్తిపరమైన విజయాలు సాధించడానికి వ్యక్తిత్వ వికాసం దోహదపడుతుంది అని ఈ కార్యక్రమాని సద్వినియోగం చేసుకునందుకు పోలీస్ సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ట్రైనర్ విజయ్ జదుపతి,ఏకే ఫౌండేషన్ చైర్మన్, హైకోర్ట్ న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్,సాగర్ సిఐ శ్రీను నాయక్,ఎస్ఐ సంపత్, తిరుమలగిరిసాగర్ ఎస్ ఐ వీరశేఖర్,పెద్దవూర ఎస్ఐ వీరబాబు,ఎ ఎస్ ఐ లు,హెడ్ కాన్స్టేబుల్స్,కానిస్టేబుల్ లు,హోం గార్డ్స్ మరియు వివిధ సిబ్బంది సభ్యులు,ఏ కే ఫౌండేషన్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతం చేయాలని శివాలయంలో పూజలు

**వేద న్యూస్, సూర్యాపేట ప్రతినిధి :**



ఈనెల 27న వరంగల్ జిల్లాలో నిర్వహించే బిఆర్ఎస్ రజితోత్సవ సభ విజయవంతం కావాలని పిల్లల మర్రి శివాలయంలో బిఆర్ఎస్ నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సన్నాక సమావేశంలో పట్టణ ప్రధాన కార్యదర్శి బూర బాల సైదులు గౌడ్ మాట్లాడారు. సమైక్యపాలనలో వివక్ష గురైన తెలంగాణ ప్రాంతాన్ని ప్రత్యేక రాష్ట్ర సాధనతో తెలంగాణ రాష్ట్రంలో మాజీ సీఎం కేసీఆర్ నెంబర్ వన్ గా తీర్చిదిద్దారని కృషి చేశారని గుర్తు చేశారు. రాష్ట్ర సాధనలో ఎన్నో అడ్డంకులను ఎదుర్కొని, ప్రాణాలను సైతం లెక్కచేయకుండా శాంతియుత వాతావరణంలో పోరాటాలు కొనసాగించారని వివరించారు. మార్పు పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరంన్నర కాలంలోనే రాష్ట్రాన్ని విధ్వంసం చేశారని విమర్శించారు. రాష్ట్రంలో ఏ ఎన్నికల జరిగినా గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు. కెసిఆర్ సభ చూసేందుకు గులాబీ శ్రేణులు ఉత్సాహంతో ఉన్నారని నాయకులు కార్యకర్తలు సమన్వయంతో వ్యవహరించి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు బంగారి శ్రీనివాస్, రాపర్తి సైదులు, బత్తుల రమేష్, రాపర్తి మహేష్, పూర్ణయ్య, శంకరాచారి, జె. సత్యనారాయణ, రాజు, వెంకన్న, లింగయ్య, వీరయ్య, నాగరాజు, సత్తయ్య, అంజయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు. అనంతరం జెండా దిమ్మెను పరిశీలించారు.

## విషతుల్యంగా మారుతున్న ఫలాలు

### - ప్రముఖ న్యాయవాది, సామాజికవేత్త బండి కనకదుర్గ

**వేద న్యూస్, రంగారెడ్డి ప్రతినిధి :**



ఆరోగ్యంతో ఉండాలంటే ఒకప్పుడు ఎక్కువగా పండ్లు తీసుకోవాలని వైద్యులు సలహాలు ఇచ్చే వారిని, ఎవరైనా అనారోగ్యం బారిన పడితే త్వరగా జీర్ణం కావడంతో పాటు అన్ని పోషకాలు అందించేందుకు పండ్లు సేవించే వారిని ప్రముఖ న్యాయవాది సామాజికవేత్త బండి కనకదుర్గ అన్నారు. సోమవారం మీడియా తో మాట్లాడుతూ అయితే ఇప్పుడు పరిస్థితులు మారాయని పండ్లు తింటే రోగాల బారిన పడుతున్నారని గతంలో కొన్ని పళ్ళు మాత్రమే రసాయనాల ద్వారా మగ్గించి విక్రయం చేసే వారిని ప్రస్తుతం దాదాపు అన్ని పనులు విషపూరిత రసాయనాలతో కృత్రిమంగా మగ్గించి అమ్ముతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సాధారణ పరిస్థితిలో మగ్గించిన పండ్ల కంటే ఇవే ఎక్కువ ఆకర్షణీయంగా ఉండడంతో ప్రజలు వీటిని కొనుగోలు చేసి లేనిపోని రోగాలు తెచ్చుకుంటున్నారని అన్నారు కనీసం ఆయా పనులకు ఉండవలసిన సహజమైన రుచి కూడా లేకుండా చప్పగా గట్టిగా ఉంటున్నాయని అన్నారు. ఇటీవల హైదరాబాదులో కొన్ని గోదాములలో కృత్రిమంగా మామిడి పండ్లను పండిస్తున్న విషయం తెలిసి అధికారులు సోదాలు నిర్వహించి వారిపై కేసులు కూడా నమోదు చేశారని అన్నారు. అయితే ఇలాంటి చర్యలు నాలు మాత్రం గానే చాలా తక్కువ స్థాయిలో ఉండడంతో మార్కెట్లో లభించే పండ్లు 99శాతం విషతుల్యంగా ఉంటున్నాయని అన్నారు. మామిడి పండ్లు అరటి పళ్ళు యాపిల్ బొప్పాయి సపోటా జామ నిమ్మ రేగు అనాస ద్రాక్ష పుచ్చ దోస దానిమ్మ ఇలా కృత్రిమంగా మగ్గింపు చేస్తున్నారని పైకి పండినట్లు కనిపించిన తొక్క తీసి చూస్తే గట్టిగా పచ్చిగా ఉంటుందని రెండు రోజులు ఆగితే కుళ్ళిపోవడం సహసిజ్జమైన సహజ సిద్ధమైన రంగు మారిపోవడం రసాయనాల వాసనలు వెదజల్లడం లాంటి సమస్యలు ఎదురవుతున్నాయని అన్నారు. క్యాల్షియం కార్బైడ్ ఇటాలియన్ సల్ఫర్ తదితర రసాయనాలను పండ్లు మగ్గించేందుకు ఉపయోగిస్తారని మామిడి పండ్ల మధ్య కాల్షియం కార్బైడ్ ఉన్న పొట్లాలు ఉంచితే కేవలం 12 గంటల వ్యవధిలో అవి పూర్తిగా మగ్గినట్లు కనిపిస్తాయని అదే విధంగా అరటిపండ్లపై ఇథాలియన్ ద్రావణాన్ని పిచికారి చేస్తారని ఒక గోదాంలో ఒకవైపు పిచ్చికారి చేసుకుంటూ చివరకు వచ్చేసరికి మొదటి వరుసలోని పండ్లు పూర్తిగా మగ్గినట్లు కనిపిస్తాయని అన్నారు. దీనిని బట్టి ఈ రసాయనం అరటిపండ్లపై ఏ మేర ప్రభావం చూపుతుందో అర్థం చేసుకోవచ్చని బొప్పాయిని మగ్గించేందుకు గ్యాస్ వాడుతారని ఎక్కువ కాలం దిగనిగలాడుతూ కనిపించడానికి మైనం పూత పూస్తారని కొన్ని సందర్భాలలో ఇంజక్షన్ ఇచ్చి వాటిని మగ్గేలా చేస్తారని అన్నారు. పాపాన్ని అరికట్టి శరీరంలో నీటి నిల్వను పెంచేలా చేసే పుచ్చకాయను కూడా ఇలాగే విషతుల్యం చేస్తున్నారన్నారు. రసాయనాన్ని ఇంజక్ట్ చేస్తే లోపల ఎర్రటి రంగు వచ్చి చేస్తుందని ఆశపడి తింటే క్యాన్సర్ శరీరంలో ప్రవేశం అవుతుందని ఇలా ఒక్కో పండుకో ఒక్కొక్క విధంగా ఆశాస్త్రీయ పద్ధతులను ఉపయోగిస్తున్నారని అన్నారు. ఈ విషయాలు అధికారులకు తెలిసిన పట్టించుకోకపోవడంతో వ్యాపారుల ఆగడాలు మితిమీరిపోతున్నాయని ఫుడ్ ఇన్స్పెక్టర్ల కొరత అధికంగా ఉండడం ఉన్న కొద్ది మంది సిబ్బందిపై పని ఒత్తిడి అవినీతి కారణంగా వీటీ జోలికి వెళ్లడం లేదని అన్నారు. గతంలో కొన్ని సందర్భాలలో కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలకు స్పందించి న్యాయస్థానాలు ఈ విషయాలను తీవ్రంగా పరిగణించి అధికారులను హెచ్చరికలు చేశాయి కొన్ని రోజులపాటు అధికారులు సోదాలు చేసే కేసులు నమోదు చేస్తారు మళ్లీ ఈ విషయం మరుగున పడిపోతుంది. 1955లో ఆహార కల్తీ నివారణ చట్టం 44 ఏ ఏ ప్రకారం విషతుల్యమైన రసాయనాలు పండ్లు మగ్గించడానికి వాడకూడదని నిషేధం విధించారు. కేంద్ర ఆహార భద్రతా చట్టం పరిధిలో 2011 ఆగస్టు 5వ తేదీన క్యాల్షియం కార్బైడ్ మైనం వంటి రసాయనాలు వాడితే చట్టపరమైన చర్యలు తీసుకునేలా మార్పులు చేర్పులు చేశారని గుర్తు చేశారు. క్యాల్షియం కార్బైడ్లతో బాధపెట్టిన పళ్ళలో విషపూరితమైన ఆర్సెలిక్ పాస్పర్ హైడ్రేడ్ ఒంటి అవశేషాలు ఉంటాయని ఇలాంటి పనులు తినడం వల్ల వాంతులు విరేచనాలు కడుపులో వికారం తలనొప్పి వంటివి తక్షణమే కనిపిస్తాయని అన్నారు. క్రమంగా రక్తహీనత రక్తపోటు వంటి రుగ్మతలు వస్తాయని కాలిలో సూదులు కుచ్చినట్లు అరచేతులు అరికాళ్ళలో మంటలు చర్మంపై దద్దుర్లు వంటి వస్తాయని పండ్లు కొనే సమయంలో వినియోగదారులు కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే కొంతవరకు ఇలాంటి విషతుల్యమైన పండ్ల బారిన పడకుండా చూసుకోవచ్చు అన్నారు. పండ్లపై అసహజ సిద్ధమైన మచ్చలు కనిపించిన గట్టిగా ఉన్న వాటిని కొనక పోవడం ఉత్తమం అని చెప్పారు. బూడిదలా కనిపిస్తుంది.. యాపిల్ పండ్ల తొక్కపై గోరుతో రాస్తే మైనం ఊడుతుంది..గోరువెచ్చని నీటిలో కడిగి కొంచెం నీటిలో ఉంచి తినడం వలన కొంతవరకు రసాయన ప్రభావం తగ్గించవచ్చు అన్నారు. కొన్న పండ్లు మగ్గినట్లు కనిపిస్తే అనుమానం వస్తే వాటిని తినక పోవడమే ఉత్తమం అన్నారు. యాపిల్ పళ్ళను తొక్క తీసి తినడం ఉత్తమం అని మార్కెట్లో రసాయనాలు కలిగిన పండ్లు విక్రయిస్తున్నట్లు అనుమానం వస్తే మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేయడం కానీ జిల్లా కలెక్టర్ కు పిటిషన్ ఇవ్వడం కానీ చేయాలని బండి కనకదుర్గ సూచించారు.

# పురుడు పోసుకుంటున్న అక్కినేపల్లి వంశవృక్షం..!

**వేద న్యూస్, రంగారెడ్డి ప్రతినిధి :**



ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 64 గ్రామాలలో అక్కినేపల్లి వారి మూలాలు ఉన్నాయని పెద్దలు చెబితే తమ గమనంలోకి వచ్చిందని, అక్కడి నుండి పుట్టిందే "అక్కినేపల్లి" వంశవృక్షం తయారు చేయాలని అనేకమంది సూచనలు సలహాలు ఇవ్వడంతో అక్కినేపల్లి ఆత్మీయ సదస్సు ఏర్పాటు చేస్తున్నట్లు రఘురాం రావు అక్కినేపల్లి తెలిపారు. వనస్థలిపురంలోని కిన్నెర గ్రాండ్ హోటల్లో "అక్కినేపల్లి ఆత్మీయ సదస్సు"లో ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాలలో ఒకప్పుడు ఒక వెలుగు వెలిగిన గడీలు నేడు కనుమరుగు అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. భాగ్యనగరానికి చేరిన కుటుంబాలను కలిపేందుకే అక్కినేపల్లి వంశవృక్షం తయారు చేయాలి అని ఆలోచన వచ్చిందని ఆ ఆలోచన కార్యరూపం దాల్చేందుకు ఒక కమిటీని కూడా ఏర్పాటు చేస్తున్నట్లు ప్రొఫెసర్ రఘురాం రావు అక్కినేపల్లి తెలిపారు. గ్రామాలలో గుడి, బడి, ఎంతో అవసరమని గుడితో ఆధ్యాత్మికత బడితో విజ్ఞానం పెంపొందుతాయని బడిని గుడిని పరిరక్షించుకోవాల్సిన అవసరం ముందు తరాల వారిపై ఉంది కావున ఒకవైపు అక్కినేపల్లి వంశవృక్షం తయారు చేస్తూనే సామాజిక సేవ రూపంలో బడులను గుడులను పునరుద్ధరించే ప్రయత్నం చేస్తామని తెలిపారు. అన్ని కుటుంబాలను కలిపే కాన్సెప్ట్ తో జరుగుతున్న ఆత్మీయ సమ్మేళనం, భవిష్యత్తులో అక్కినేపల్లి వారికి ఉద్యోగ ఉపాధి రంగాలలో సేవలు అందజేసేందుకు యంత్రాంగాన్ని తయారు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా యువత చేయి చేయి కలిపి మా యజ్ఞంలో పాలు పంచుకోవాలని ప్రొఫెసర్ రఘురాంరావు కోరారు.

ఉమ్మడి నల్లగొండ జిల్లా చెట్ల చెన్నారంకు చెందిన విశ్రాంత లెక్చరర్ అక్కినేపల్లి మధుసూదన్ రావు మాట్లాడుతూ వంశవృక్షం అనే గ్రంధాన్ని మహావృక్షంగా తీర్చిదిద్దాలని, అక్కినేపల్లి ఆడపిల్లల వారి పేర్లు కూడా అందులో రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమానికి ముందుగా గణపతి ప్రార్ధన జ్యోతి ప్రజ్వలన తో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కిషోర్ కుమార్ ఆలపించిన పాటలను నగరంలోని ప్రముఖ త్యాగరాయ గాన సభ, రవీంద్ర భారతి, సిటీ కల్చర్ సెంటర్లలో, సింగర్ రాంగోపాల్ పాడిన కిషోర్ కుమార్ పాటలు ప్రేక్షకుల కరతాళధ్వనులు అందుకున్నాయి అనంతరం అక్కినేపల్లి హారిక ఆలపించిన "గరుడ గమన" అనే పాట ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. తరువాత రాయిని గూడెం కు చెందిన అక్కినేపల్లి విజయలక్ష్మి అక్కినేపల్లి వైభవం గురించి రాసిన పాటను గుడివాడ రాము ఆలపించి ప్రేక్షకుల మన్ననలు అందుకుంది. ఇంకా ఈ కార్యక్రమంలో అక్కినేపల్లి మురళీధర్ రావు (అడ్వకేట్) అక్కినేపల్లి పట్టాభి రామారావు, అక్కినేపల్లి పురుషోత్తమరావు రిటైర్డ్ ప్రొఫెసర్ అక్కినేపల్లి రామారావు పలువురు సీనియర్ సిటిజెన్లు ఈ సందర్భంగా వంశవృక్షం పటం తయారీకి విశేష కృషి చేసిన శ్రీనివాసరావు దంపతులను శాలువతో సన్మానించారు. అదే విధంగా అక్కినేపల్లి వంశస్థులకు ఆతిథ్యం ఇచ్చిన సరిత రమేష్ బాబు దంపతులను కూడా సన్మానించారు.

## అంగన్వాడిలో చిన్నారులకు
# అన్నప్రాసన, అక్షరాభ్యాసం




**వేద న్యూస్,మాడ్గులపల్లి :**

ఐసీడీఎస్,దామచర్ల ప్రాజెక్టు ఆగామోత్కూర్ సెక్టర్ పరిధి లోని కోయిలపాడుఅంగన్వాడి కేంద్రంలో సోమవారం పోషణ పక్షంకార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ నాగమణి పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు బాలింత లు ,పిల్లలు ప్రతిరోజు చిరు ధాన్యాలు,పప్పులు, పాలు, పండ్లు,ఆకుకూరలు, కూర గాయలు, తీసుకోని పూర్తి ఆరోగ్యవంతులుగా ఉండాలని అవగాహన కల్పించారు. అనంతరం పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ పార్వతి,ఆశవర్కర్లు జానకమ్మ,యాదమ్మ ,విఓఎ సోని, జ్యోతి ,తల్లులు ,పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# పేద బ్రాహ్మణులకు సంక్షేమానికి కృషి చేస్తా

## – రాష్ట్ర రహదారులు అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి

**వేద న్యూస్, రంగారెడ్డి ప్రతినిధి :**



ప్రభుత్వ పరంగా పేద బ్రాహ్మణులకు అందవలసిన అన్ని సౌకర్యాలను అందించేందుకు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలంగాణ రాష్ట్ర రహదారుల అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బ్రాహ్మణ సేవా సంఘం తుర్కయంజాల్, టీచర్స్ కాలనీలో రంగారెడ్డి జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మంగు రాఘవరావు ఆధ్వర్యంలో ఏర్పాటు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బ్రాహ్మణుల అవసరాల కోసం తన పరిధిలో వెయ్యి గజాల స్థలాన్ని అందజేసి బ్రాహ్మణ భవన నిర్మాణానికి కృషి చేస్తానని రామ్ రెడ్డి హామీ ఇచ్చారు. రంగారెడ్డి జిల్లాలోని పలు ప్రాంతాల నుండి బ్రాహ్మణ పెద్దలు కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు. చైర్మన్ హరిత ధనరాజ్ మాజీ లిడ్ క్యాప్ చైర్మన్ ప్రసన్న కుమార్ శర్మ, బ్రాహ్మణ పెద్దలు మడుపు వేణుగోపాలరావు సునీల్ శర్మ పురోహితులు వీర రాజు రంగారెడ్డి జిల్లా అన్ని నియోజకవర్గ బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు కార్యదర్శులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గాన్ని రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంగు రాఘవరావు ప్రకటించారు. అధ్యక్షులు ముసి పట్ల మోహన్ రావు, ప్రధాన కార్యదర్శి వలిపే రాఘవేంద్రరావు, కోశాధికారి ఆదిమూలం వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు నెల్లెట్ల గోవర్ధన్ రావు, మడుపు వసంతరావు, పప్పు వెంకట శివకుమార్, అక్కినేపల్లి రుక్మిణి, సహాయ కార్యదర్శులు కొప్పర్తి రాధిక వాడ్రేవు శివరామారావు కార్యనిర్వాహక కార్యదర్శి గౌతమరాజు రఘురాం లను ఎన్నుకున్నట్లు తెలిపారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన సమావేశం

**వేద న్యూస్, ఎల్బీనగర్ :**



రంగారెడ్డి జిల్లా వనస్థలిపురంలో ప్రశాంతి విద్యానికేతన్ 1995-1996 పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమావేశాన్ని సోమవారం హస్తినపురంలోని ఒక హోటల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మీయ సమావేశంలో అప్పటి మధుర స్మృతులు నెమరు వేసుకోవడం చిన్ననాటి జ్ఞాపకాలు అల్లరులు అన్నిటినీ మాట్లాడుకోవడం ఇన్ని సంవత్సరాల తర్వాత ఇలా ఒకరికొకరు కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ చంద్రారెడ్డి,పార్వతి,లక్ష్మీ,నాగభూషణం,సబితా,శంకర్ రెడ్డి గార్లు మరియు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డొంకను కబ్జాదారుల నుండి కాపాడండి

**వేద న్యూస్, కోదాడ టౌన్ :**



సూర్యాపేట జిల్లా కోదాడ మండలం కొమరబండ రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ డొంకను కబ్జాదారుల చెర నుండి విడిపించి రైతులు పంట పొలాలకు వెళ్లే దారిని కాపాడాలని కొమరబండ రైతు కొల్లు రాజశ్రీ సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనకు పుట్టింటి వారు పసుపు కుంకుమ కింద ఆరున్నర ఎకరాల భూమి ఇచ్చారని, గ్రామ నక్షా ప్రకారం రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ లో పడమర వైపు డొంకను హద్దుగా చూపారని చెప్పారు. కానీ గత కొన్ని సంవత్సరాల నుండి డొంకను చాలా వరకు ఆక్రమించు కొన్నారని, మిగిలిన కొంత డొంకను సైతం కొందరు ఆక్రమించుకోవాలని చేస్తున్న ప్రయత్నాలను ఇన్నాళ్లుగా తాము అడ్డుకుంటూ వస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్, కోదాడ ఆర్డీవో,తహసీల్దార్ తదితర రెవెన్యూ అధికారులు తక్షణమే సర్వే చేయించి డొంకకు హద్దు రాళ్ళను పాతించి ప్రభుత్వ డొంకను కాపాడాలని కోరారు. లేనిపక్షంలో ఆ ప్రాంత రైతుల పొలాల మధ్య దారి విషయంలో వైషమ్యాలు పెరిగి ఘర్షణలు తలెత్తే ప్రమాదం ఉన్నదని హెచ్చరించారు.

# బీజేపీతోనే దేశాభివృద్ధి

**వేద న్యూస్, శాయంపేట:**




శాయంపేట మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ యందు భారతీయ జనతా పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు నిషిధర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా జయంతి వారోత్సవాలు జరుపుతూ మాజీ ప్రధానమంత్రి అటల్ బీహార్ వాజ్పేయిశతజయంతి ఉత్సవాలను, వక్ఫ్ బోర్డు కు సంబంధించిన అంశాలపై కార్యకర్తలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాజీ పార్లమెంట్ సభ్యులు సీతారాం నాయక్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు,మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్, మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్, రాష్ట్ర అధికార ప్రతినిధులు చందుపట్ల కీర్తిరెడ్డి,వెంకట్ రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. 75 సంవత్సరాలు ఈ దేశాన్ని పాలించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ, ఆ పార్టీ ఎత్తుకున్న నినాదం గరీబి ఆటావో అది ఇప్పటికి నెరవేరలేదు. ఈ దేశంలో అంబేద్కర్ మా పార్టీ వాడు అని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ కు ఏమీ గుర్తింపు ఇవ్వకపోగా ఆయనను చాలా సందర్భాల్లో అవమానపరిచారని ఆయన ప్రత్యక్ష రాజకీయాల్లో పోటీ చేస్తే మాజీ ప్రధాని నెహ్రూ దగ్గరుండి ప్రచారంలో పాల్గొని ఆయనను ఓడించారు అన్నారు. ఆ సందర్భంలో అంబేద్కర్ అక్కున చేర్చుకున్న భారతీయ జనసంఘ్ ఆయనకు మద్దతు తెలుపుతూ రాజ్యసభకు పంపిందని బిజెపి అధికారంలోకి వచ్చాకే అంబేద్కర్ కి భారతరత్న ఇవ్వడం జరిగింది అన్నారు. ఈరోజు దేశంలో జై భీమ్ జై బాపూ జై సం విధానాన్ని చెప్తూ బ్యానర్లు పట్టుకుని ఏదో కపట పాదయాత్రలు చేస్తున్నదని వారు ఎద్దేవా చేశారు. అదేవిధంగా అటల్ బీహార్ వాజ్పేయి ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో ఎంతో ఉన్నత విలువలైన రాజకీయాలు నడిపిస్తూనే,ఈ దేశ అభివృద్ధి కొరకు నిరంతరం పాటుపడ్డాడని, రవాణా వ్యవస్థ బాగుపడితేనే దేశం బాగుపడుతుందని ముందే అంచనా వేసిన అటల్ బీహార్ వాజ్పేయి స్వర్ణ చతుర్భుజి అనే పథకం ద్వారా దేశంలో అన్ని రాష్ట్రాలకు ప్రధాన రహదారులను అనుసంధానం చేసిన ఘనత బీజేపీ ది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి, వెన్నంపల్లి పాపయ్య,చదువు రామచంద్రరెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు బట్టు రవి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాయరాకుల మొగిలి, జిల్లా యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటికొండ రవికిరణ్, కిసాన్ మోర్చా అధ్యక్షులు పోల్సనీ తిరుపతిరావు, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు పులియాల రాజు, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు సయ్యద్ సర్వర్ ,ఓబీసీ మోర్చా అధ్యక్షులు జగ్గయ్య, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు సయ్యద్ గాలిఫ్,అధ్యక్షులు మండల అధ్యక్షులు నరహరిశెట్టి రామకృష్ణ, జిల్లా కౌన్సిల్ మెంబర్ కానుగుల నాగరాజు, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పు రాజు, యువ మోర్చా జిల్లా కార్యదర్శి లడే శివ, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు గాదె రమాదేవి,దళిత మోర్చా మండల అధ్యక్షుడు మంద సురేష్, మండల ప్రధాన కార్యదర్శి మామిడి విజయ్, గంగుల రమణారెడ్డి, వనం దేవరాజు, మోత్కూరి సత్యనారాయణ, ఎర్ర రాకేష్ రెడ్డి కడారి చంద్రమౌళి, బాసాని నవీన్, బత్తుల రాజేష్, మేకల సుమన్, కోమటి రాజశేఖర్, పున్నం సాంబయ్య, కన్నెబోయిన రమేష్, ముల్కనూరి వెంకటేష్, మంద మధు, చెక్క దినేష్, మునుకుంట్ల చంద్రమౌళి, మూడేడ్ల పైడి, పరుష బోయిన శంకర్, లావుడియా జగన్ నాయక్, కృష్ణ, వైనాల వీరస్వామి, సీతారాం రెడ్డి,వంగరి వంశీ, గాదె సుధాకర్, ఎర్ర తిరుపతిరెడ్డి, బొంకూరి శివ,జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతుల భూ సమస్యలు తీర్చేందుకే భూభారతి

**వేద న్యూస్, నల్లగొండ ప్రత్యేక ప్రతినిధి :**

రైతుల భూ సమస్యలు తీర్చేందుకే రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం-2025 తీసుకువ చ్చిందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. భూ భారతిపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా సోమవారం ఆమె నల్గొండ జిల్లా, గుండ్ల పల్లి తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై రైతులకు తెలంగాణ భూ భారతి (భూమి హక్కుల చట్టం -2025) పై అవగాహన కల్పించారు. ధరణిలో భూములకు సంబంధించి సవరణలు చేసేందుకు అవకాశం లేదని,భూ భారతి లో రికార్డులను అప్ డేట్ చేసే అవకాశం ఉందన్నారు. సక్సేషన్ ,మ్యుటేషన్ కు దరఖాస్తు చేసుకున్న 30 రోజులలో అవుతుందని,30 రోజులలో కాకుంటే 31 వ రోజు ఆటోమేటిక్ గా అవుతుందన్నారు. భూ భారతిలో క్షేత్రస్థాయిలో పరిశీలించిన మీదటే భూములు రిజిస్ట్రేషన్ చేసే అవకాశం ఉందని తెలిపారు. ధరణిలో అనుభవదారులకు ప్రాధాన్యత లేదని,భూ భారతిలో అనుభవదారుకు ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. భూ భారతిలో భూములకు సంబంధించిన వివరాలన్నీ ఆన్లైన్లో నమోదు చేయబడతాయని, ఈ వివరాలన్నీ అన్ని శాఖలకు పంపించడం జరుగుతుందని,ఎవరైనా ఈ వివరాలను చూసుకోవచ్చని అన్నారు. ఆధార్ కార్డ్ లాగే భూములకు భూదార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని, రుణాలు కావాలంటే రైతు ఎలాంటి కాగితాలు సమర్పించాల్సిన అవసరం లేదని, ఆన్లైన్లో ఉన్న భూముల వివరాల ఆధారంగా రైతుకు రుణం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ధరణిలో లేని అప్పీల్ అవకాశం భూ భారతి లో ఉందని ఆమె వెల్లడించారు. అప్పీల్స్ అవకాశం భూ భారతి లో ఉందని, ధరణి ఉన్న సమయంలో రిజిస్ట్రేషన్లు సవరణలు చేసే అధికారం లేదని,ఇప్పుడు జిల్లా స్థాయిలోనే సవరణలు చేసే అధికారం ఉందని ఆమె తెలిపారు. ఒక వేళ రైతు న్యాయ సహాయం అవసరమైతే ఉచితంగా ప్రభుత్వమే ఏర్పాటు చేస్తుందన్నారు. సాదా బైనామీల వివాదాల పరిష్కారం భూ భారతి లో ఉందని అన్నారు. దేవరకొండ ఆర్ డిఓ రమణారెడ్డి, తహసిల్దార్ భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడి కుటుంబానికి ఆర్థిక చేయూత

**వేద న్యూస్, సూర్యాపేట ప్రతినిధి:**

ఆత్మకూరు మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల శెట్టిగూడెంలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న పల్లా సుదర్శన్ రెడ్డి గత ఫిబ్రవరి నెలలో అనారోగ్య కారణం చేత మృతి చెందాడు. వారికి ఒక కూతురు, కుమారుడు ఉన్నారు. తెలంగాణ సిపిఎస్ ఉద్యోగుల సంఘం వారి కుటుంబానికి ఆర్థిక సాయం చేద్దామని జిల్లాలోని ఉద్యోగ, ఉపాధ్యాయుల సహకారంతో ఒక లక్ష 31 వేల 700 రూపాయలను జమ చేసి ఆ పాప పల్లా నిర్వణ రెడ్డి పేరు మీద స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో సుకన్య సమృద్ధి యోజన ఖాతాలో డిపాజిట్ చేయడం జరిగింది. అట్టి బ్యాంక్ పాస్ పుస్తకాన్ని సూర్యాపేట,ఆత్మకూరు మండల విద్యాధికారులు శ్రీ శేషగాని శ్రీనివాస్ గౌడ్ మరియు ధారాసింగ్ ,గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గోపగాని సోమయ్య చేతుల మీదుగా సుదర్శన్ రెడ్డి కూతురు పల్లా నిర్వణరెడ్డి-భార్య సునీతలకు స్థానిక ఎంఈఓ ఆఫీస్ లో అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ మన్నూరు నాగన్న ,జిల్లా అధ్యక్షులు నేరెళ్ల దేవరాజు, జిల్లా నాయకులు అమరబోయిన రామకృష్ణ, రావులకొళ్ళు సుధాకర్, మెంతబోయిన సైదులు,లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేద న్యూస్

మంగళవారం ఏప్రిల్ 22, 2025



## ప్రజలు బీజేపీ పాలన కోరుకుంటున్నారు

**వేద న్యూస్, సూర్యాపేట ప్రత్యేక ప్రతినిధి :**

జిల్లా కేంద్రంలో సోమవారం భారతీయ జనతా పార్టీ సూర్యాపేట జిల్లా కార్యవర్గ సమావేశం ఆ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. భారతీయ జనతా పార్టీని సంస్థగతంగా బలోపేతం చేయడమే మన లక్ష్యం అని అందుకు అనుగుణంగా క్రియాశీల సభ్యత్వాలు పూర్తిచేసి మిగిలిన బూత్ కమిటీలు పూర్తి చేయాలన్నారు. జిల్లా సమావేశం అనంతరం మండలాల విస్తృత స్థాయి సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు బిజెపిని కోరుకుంటున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర పార్టీ ఇచ్చే పిలుపులను కార్యకర్తలు విజయవంతం చేయాలన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచుకొని అత్యధిక స్థానాలలో విజయం సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి రాజమౌళి, రాష్ట్ర నాయకులు బొబ్బ భాగ్యరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శులు సలిగంటి వీరేంద్ర, మల్లెపాక సాయిబాబా, అసెంబ్లీ కన్వీనర్లు కాపా రవికుమార్, కనగాల నారాయణ,రాష్ట్ర నాయకులు నూనె సులోచన, బొలిశెట్టి కృష్ణయ్య, వంగవీటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పోప్ ఫ్రాన్సిస్ మృతి పట్ల సీఎం సంతాపం

**వేద న్యూస్, హైదరాబాద్ ప్రత్యేక ప్రతినిధి :**



ప్రపంచ క్రైస్తవులకు మార్గదర్శి, రోమన్ కాథలిక్ చర్చి పరమ గురువైన పోప్ ఫ్రాన్సిస్ మరణం పట్ల ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. క్రైస్తవ సమాజానికి, ప్రపంచవ్యాప్తంగా ఉన్న పోప్ అనుయాయులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రేమ, కరుణ మార్గాలను బోధిస్తూ, పేదల సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ, శాంతి స్థాపన, అంతర్ధార్మిక సామరస్యం కోసం పోప్ ఫ్రాన్సిస్ చేసిన కృషి స్ఫూర్తిదాయకమని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. అర్జెంటీనాలో సామాన్య కుటుంబంలో జన్మించి, పోప్ స్థాయికి ఎదిగిన ఆయన, తన నిరాడంబర జీవనశైలితో, ప్రజలకు చేరువై, వాటికన్ సిటీని, పోప్ స్థానాన్ని సామాన్యులకు మరింత సన్నిహితం చేసిన మహోన్నత గురువర్యులుగా చరిత్రలో నిలిచిపోతారని అన్నారు. ఈ దుఃఖ సమయంలో క్రైస్తవ సమాజానికి అండగా నిలుస్తున్నామని భరోసా ఇచ్చారు. పోప్ ఫ్రాన్సిస్ ఆత్మకు శాంతి, ఆయన భక్తులకు మనోధైర్యం కలగాలని భగవంతుణ్ణి ప్రార్థించారు.

## పరిమితి మించి వైద్యం చేస్తే కఠిన చర్యలు

**వేద న్యూస్, కోరుట్ల ప్రతినిధి:**



జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండల వైద్యాధికారి డాక్టర్ ఎల్లాల అంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సారెస్పీ ఫంక్షన్ హాల్ నందు మెట్ పల్లి మండల పరిధిలోని ఆర్ఎంపీలకు వారి విధులు, పరిధులకు సంబంధించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యధికారి డాక్టర్ ఎల్లాల అంజిత్ రెడ్డి మాట్లాడుతూ ఆర్ఎంపీలు ఎవరు కూడా రోగులకు ఐ.వి ఫ్లూయిడ్స్ పెట్టడం, ఇంజక్షన్లు చేయడం కానీ చేయకూడదని ప్రథమ చికిత్స మాత్రమే రోగికి చేయాలని తమ పరిది ధాటి చికిత్స చేసిన ఆర్ఎంపీ లపై కఠినమైన చర్యలు తీసుకోబడతాయని అన్నారు. ప్రధానంగా గ్రామీణ వైద్య ఆరోగ్య సలహాదారులు(ఆర్ఎంపి) వారు ఆయా హాస్పిటల్స్ పేర్లతో బోర్డులను ప్రదర్శించకూడదని అన్నారు. క్లినిక్‌లు, హాస్పిటల్, వైద్యశాల, ఆరోగ్య సంరక్షణ కేంద్రం, దవాఖాన వంటివి పేర్లు ఎట్టి పరిస్థితిలో వాడకూడదని అన్నారు. ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని, యాంటీ బయోటిక్స్ సూచించకుండా ప్రభుత్వ నిబంధనలు పాటించాలని అన్నారు. మెడికల్ షాపులు చెల్లుబాటు అయ్యే ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు అమ్మకూడదన్న ప్రభుత్వ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని తెలిపారు. లేనిచో చర్యలు తీసుకొనబడునని హెచ్చరించారు.

## స్లాట్ బుకింగ్ విధానం రద్దు చేయాలి

**వేద న్యూస్, సూర్యాపేట ప్రతినిధి :**

ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన స్లాట్ బుకింగ్ విధానాన్ని తొలగించి పాత పద్ధతి ద్వారానే రిజిస్ట్రేషన్లు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని సూర్యాపేట దస్తావేజు సంఘం అధ్యక్షులు తన్వీర్ హుస్సేన్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ధర్నా నిర్వహించి మాట్లాడారు. గత ప్రభుత్వంలో స్లాట్ బుక్ విధానాన్ని రద్దు చేసిందని మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ విధానాన్ని అమలు చేయడం వలన కొన్ని వేల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. స్లాట్ విధానంతో రానున్న రోజుల్లో డాక్యుమెంట్ రైటర్స్ జీవన ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. దీంతో వినియోగదారులు నష్టపోయే అవకాశం ఉందన్నారు. అనంతరం సబ్ రిజిస్ట్రార్ గుడుగుంట్ల అంబేద్కర్‌కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు ఆకునూరి మురళీ మనోహర్ రావు, కందిమల్ల మధుసూదన్, గౌరవ సలహా దారులు ఎండి గౌస్ ఖాన్, రవీందర్ రావు, గట్టు మహేందర్, వీర్లపాటి వెంకన్న, మారోజు విక్రమ్ కుమార్, చెరుకు శ్రీనివాస్, కొల్లూరు సోమయ్య, వినయ్ కుమార్, నజీర్, పసుపులేటి సతీష్, రజినీకాంత్, సాయి, విక్రమ్, నజీర్ బాషా, ఉపేంద్రాచారి, జానయ్య, ప్రతాప్, ఉపేందర్, వెంకన్న, చైతన్య, సందీప్, నరేష్, హరీష్, మహేష్, ఉమారాణి, మదీన, వర్రే శివ తదితరులు పాల్గొన్నారు.




## తాటి కల్లులో ఔషధాలు

# పుష్కలం!



**వేద న్యూస్, నల్లగొండ ప్రత్యేక ప్రతినిధి:**

తెలంగాణలోనే కల్లు ప్రియులు ఎక్కువ. తాటికల్లు ఈతకల్లు తాగటం వల్ల ఆరోగ్యానికి మేలు జరుగుతుందని గీత కార్మికులతో పాటు రైతులు, కల్లు ప్రియులు పేర్కొంటున్నారు. గతంతో పోలిస్తే ఇప్పుడు గ్రామాల్లో గిరాకీ ఎక్కువ అని నాణ్యమైన కల్లును కల్లు ప్రియులకు అందిస్తున్నామని గీత కార్మికులు పేర్కొంటున్నారు. చాలా వరకు తాటికల్లు, ఈత కల్లు తాగటం వల్ల ఆరోగ్యానికి మేలు జరుగుతుందని శాస్త్రవేత్తలు తెలుపుతున్నారు. ఈ కల్లు కాకుండా వైన్ షాప్ లో దొరికే మందును సేవించటం వల్ల అనేక రోగాల భారిన పడే అవకాశం ఉందని అంటున్నారు. అదే తాటి చెట్టు, ఈత చెట్టు ద్వారా ప్రకృతి ప్రసాదించే కల్లు తాగటం వలన ఎలాంటి అనారోగ్య సమస్య లేకుండా ఆరోగ్యానికి మేలు జరుగుతుందన్నారు. ఈ సంధర్భంగా బంటు కిట్టి గౌడ్ మాట్లాడుతూ అనునిత్యం గీత కార్మికుడి జీవిత పోరాటమేనని ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని చెట్టు నుంచి కల్లు తీసేందుకు కష్టపడుతున్నామని అన్నారు. గత ప్రభుత్వం నుండి న్యాయం జరగలేదు. గౌడ కులస్తులకు ప్రస్తుతం పాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వమైన గౌడన్నలకు చేయూతను అందించి సరైన సెఫ్టీ పరికరాలను అర్హులైన గౌడ కులస్తులకు అందిస్తుందని అభిప్రాయపడుతున్నారు. ఎంతో మందికి తాటికల్లు అంటే ప్రాణమని గ్రామీణ ప్రాంతాలలో నాణ్యమైన కల్లు అధికంగా దొరుకుతుందని నగరాల్లో దొరకటం చాలా కష్టం కాబట్టి తాటికల్లు కావాలి అనుకొనే నగర





వాసులు చుట్టూ పక్కల ఉండే గ్రామాలకు వెళ్లి మరి తాగి వస్తుంటారు. తాటి కల్లు ఆరోగ్యానికి మంచిదని ఏ దావత్‌లో నైనా ఆనాడు ఈనాడు తాటికల్లు తాగటం ఆనవాయితీగా మారిందని ఆయన అన్నారు. తాటికల్లు ఔషదంగా తీసుకునే వారి సంఖ్య కూడా చాలా ఎక్కువగానే ఉంది. దీన్ని హెల్త్ టానిక్ గా చెప్పుకుంటారని ఎన్నో పరిశోధనలు కూడా తాటి కల్లు ఆరోగ్యానికి ఎంతో మేలుచేస్తుందని అన్నారు. సెలవు దినం వచ్చింది అంటే చాలు పట్నవాసులు పల్లెలకు వచ్చేముందు ఫోన్ చేసి మరీ బుక్ చేసుకుంటారని అన్నారు. ఎంతో మంది ఉన్నత స్థాయి వాళ్ళు కూడా ఆయా గ్రామాల్లోకి సరదాగా వచ్చి గౌడన్నలతో కబుర్లు పెట్టి వెళ్తుంటారని పొద్దటి పూట కల్లుకి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుంటారని అదేవిధంగా పొద్దాటి చెట్టు కల్లు అంటే ఎక్కువగా ఇష్టపడుతుంటారని ఈ చెట్ల కల్లు అక్టోబర్, నవంబర్ నెలలో మొదలై నెల చివరి వరకు పారుతుందని ఈ తాగటానికి ఎక్కువ మంది ఇష్టపడుతారని అంటున్నారు. ఈ కల్లు చిన్న పిల్లలకు తాగుపిస్తే తిమ్మిరి పోతుందని పెద్దలు అంటుంటారు. ప్రభుత్వం గీతాకార్మికులను ఆదుకోవాలి, బెల్టు షాపులు తగ్గిస్తే మాకు గిరాకీ ఎక్కువగా ఉంటుందన్నారు. కల్తీ మద్యం తాగి ఎక్కువమంది అనారోగ్యానికి గురవుతున్నారని చెప్పారు. ప్రభుత్వాలు మారినా మా గౌడన్నల బతుకు మారలేదని వాపోయారు. మన తెలంగాణ రాష్ట్ర లో కూడా కులస్తులకు సంభందించిన మంత్రులు,ఎమ్మెల్యేలు ఉన్నారు...కానీ మా గౌడ కులస్తులకు న్యాయం జరగటం లేదని వేద న్యూస్ ప్రతినిధితో తన సమస్యను విన్నవించుకున్నారు. ప్రభుత్వం ప్రతి ఒక్క కులానికి వారికి కావాల్సిన ఆయుధాలతో పాటు గొర్లు,బర్లు ఇచ్చి వారిని ప్రోత్సహిస్తుంది. కానీ గౌడన్నలకు మాత్రం ప్రభుత్వం నుండి ఆదరణ కరువైందని పలువురు గౌడన్నలు వాపోతున్నారు. గౌడన్నలకు చేయూతను అందించి న్యాయం చెయ్యమని గౌడన్నలు కోరుతున్నారు.

## రైతుల భూ కష్టాలు తీర్చడం కోసమే భూ భారతి

### ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**వేద న్యూస్, వరంగల్ జిల్లా :**



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంతో రైతుల అన్ని భూ సమస్యలు తీరుతాయని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. గత ధరణి చట్టంతో రైతులు మోసపోయారని అన్నారు. వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో గల రైతు వేదిక ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ హక్కుల రికార్డ్ పథకం (భూ భారతి చట్టం పై అవగాహన సదస్సు నిర్వహించగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, జిల్లా కలెక్టర్ సత్య శారదతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ భూ భారతి చట్టం ద్వారా భూముల రికార్డులు పారదర్శకంగా నిర్వహించి, భవిష్యత్ తరాలకు భూ హక్కుల విషయంలో స్పష్టత కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెప్పారు. భూ కబ్జాలు, అక్రమాలు, వివాదాలు తొలగించి రైతులకు భద్రత కల్పించేందుకు ఈ చట్టం కీలకంగా పనిచేస్తుందని చెప్పారు. రైతులు తమ భూములకు సంబంధించి పూర్తి సమాచారం అందించడంతో పాటు, అధికారులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో భూ రికార్డులను నూతనంగా నమోదు చేస్తారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి మానస పుత్రికగా భూ భారతి నిలుస్తుందన్నారు. రైతులు ఎలాంటి అనుమానాలు లేకుండా భూమి వివరాలను అధికారులు చేపడుతున్న సర్వేల్లో సరిగ్గా నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ చట్టం అమలుతో భవిష్యత్తులో భూ సంబంధిత సమస్యలకు స్థానం ఉండదన్నారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ చట్టం రైతుల భవిష్యత్తు కోసమేనని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూ సమస్యలను పరిష్కరించడానికి అమలు చేయనున్న భూ భారతి చట్టం ద్వారా ఎక్కువ మొత్తంలో భూ సమస్యలు పరిష్కారం అవుతాయని, భూ భారతి చట్టంపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు.

ధరణిలో భూ సమస్యల పై దరఖాస్తులు చేసుకోవాలంటే 33 మాడ్యుల్స్ ఉండేవని, ప్రస్తుతం భూభారతి చట్టంలో కేవలం నాలుగు మాడ్యుల్స్ మాత్రమే ఉండి సులభతరమైన పద్దతిలో దరఖాస్తు ప్రక్రియ ఉంటుందని అన్నారు. సాదాబైనామా వారసత్వ భూమి చేయుటకు 30 రోజుల కాలవ్యవధి ఉంటుందని 30రోజుల తర్వాత ఒక్కరోజు ఆలస్యమైన ఆటోమేటిక్ గా మ్యుటేషన్ అవుతుందని ,అందుకు అధికారులు జవాబు దారీతనం కలిగి ఉండేలా ఈ చట్టం రూపకల్పన చేయ డమైనది అన్నారు. ఈ సందర్భంగా భూభారతి చట్టం 2025ను పిపిటి ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తమిళనాడు సీఎం స్టాలిన్ చిత్రపటానికి పాలాభిషేకం

**వేద న్యూస్,కోదాడ/మునగాల:**



పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్ చూసైనా తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించేందుకు వెంటనే ముందుకు రావాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిమాండ్ చేశాడు. తమిళనాడులో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించిన ముఖ్యమంత్రి స్టాలిన్ చిత్రపటానికి సూ ర్యాపేట జిల్లా మునగాల మండలం కలకోవ గ్రామంలో సం ఘం నేతలతో కలిసి ఘనంగా పాలాభిషేకం చేశారు. సోమవారం సూర్యాపేట జిల్లా మునగాల మండలం కలకోవ గ్రామంలో సమాజంలో అట్టడుగున ఉన్న వికలాంగుల సామా జిక వర్గానికి పంచాయతీ మున్సిపాలిటీలో ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్ కల్పిస్తూ తమిళనాడు అసెంబ్లీలో చట్టం చేసిన తమిళనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. రాష్ట్రంలో వికలాం గుల బ్యాక్లాగ్ ఉద్యోగాలను భర్తీ చేయాలని వికలాంగుల సంక్షేమ శాఖను మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి వేరుచేసి ప్రత్యేక శాఖగా ఏర్పాటుచేసి వికలాంగుల సంక్షేమ శాఖకు వికలాంగుండే మంత్రిగా నియమించాలని డిమాండ్ చేశారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు ఆధ్వర్యం లో నిర్వహించిన ఈ పాలాభిషేకం కార్యక్రమంలో సంఘం మునగాల మండల అధ్యక్షులు గోపిరెడ్డి మదన్ మోహన్ రెడ్డి,సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గోగుల శేఖర్ రెడ్డి,సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు మున్న మధు, యాదవ్ విద్యార్థి సంఘం నాయకులు కొల్లూరి సాయి, వికాస్ సాయి,విక్రమ్, వినయ్,నాగవాణి,కావ్య, విన్నం జ్వాల, వెగ్గలం మహేశ్వరి,స్వాత్విక, సత్యనారాయణ, సక్కుబాయమ్మ ,ఆదయ్య, ముత్తమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

## అంబులెన్స్ సిబ్బందికి రూమ్ వసతి కల్పించాలి

మొదటి పేజీ తరువాయి

వారు తెలిపారు. ఎండలో ఉంటూ మలమూత్రాలకు, స్నానాలకు, విశ్రాంతి,భోజనానికి అనేక ఇబ్బందులు పడుతున్నట్లు వారు తెలిపారు. తక్షణమే వారికి విశ్రాంతి వసతి రూము ఏర్పాటు చేయాలని వినతి పత్రం ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆడేపు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు చెన్నమనేని క్షమాపణలు చెప్పాలి

**వేద న్యూస్, వేములవాడ ప్రతినిధి :**



వేములవాడ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు పౌరసత్వంపై తెలంగాణ హైకోర్టు తీసుకున్న కీలక నిర్ణయాన్ని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేస్తూ స్వాగతించారు. గత పదిహేను సంవత్సరాలుగా న్యాయ పోరాటం చేస్తున్న తనకు ఈ తీర్పు న్యాయవివేకానికి ప్రతీకగా నిలిచిందని ఆయన తెలిపారు. తెలంగాణ హైకోర్టు ఇటీవల చెన్నమనేని రమేష్ బాబు భారత పౌరుడు కాదని స్పష్టంగా తీర్పు ఇచ్చింది. ఆయన జర్మన్ పౌరసత్వం కలిగి ఉన్నప్పటికీ, తప్పుడు పత్రాలతో భారత పౌరసత్వం పొందారని, అధికారులు, న్యాయస్థానాలను తప్పుదోవ పట్టించారని కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న పౌరసత్వం రద్దు నిర్ణయాన్ని సమర్థించిన హైకోర్టు, కోర్టు ఖర్చుల కింద రూ. 30 లక్షలు చెల్లించాలంటూ తీర్పు ఇచ్చింది. అందులో రూ. 25 లక్షలు పిటిషనర్ అయిన ఆది శ్రీనివాస్‌కు, మిగతా రూ. 5 లక్షలు హైకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీకి చెల్లించాల్సిందిగా ఆదేశించింది. దీంతో సోమవారం హైకోర్టు జస్టిస్ విజయ్ సేన్ రెడ్డి బెంచ్ ముందు రూ. 25 లక్షలు పిటిషనర్ ఆది శ్రీనివాస్‌కు చెన్నమనేని రమేష్ తరపు న్యాయవాది డీడీ అందించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ పదిహేను ఏళ్లుగా తాను చేస్తున్న పోరాటానికి న్యాయమూర్తులు న్యాయం చేశారన్నారు. కోర్టు ఖర్చులు చెల్లిస్తూ చెన్నమనేని తన తప్పును నిశబ్దంగా ఒప్పుకున్నారని ఇది రుజువు అయ్యిందన్నారు. ఈ తీర్పు ప్రజాస్వామ్యంలో న్యాయ వ్యవస్థపై విశ్వాసాన్ని మరింత పెంచుతుందని పేర్కొన్నారు. ఆది శ్రీనివాస్, చెన్నమనేని గతంలో పౌరసత్వం లేని స్థితిలో ఎమ్మెల్యేగా ఉన్నారు, ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. ఆయన వేములవాడ అభివృద్ధిని అడ్డుకున్నారని విమర్శించారు. ప్రభుత్వం నుంచి అక్రమంగా తీసుకున్న జీతభత్యాలపై త్వరలో భారత హోంశాఖ, జర్మన్ అధికారులకు,ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తానని వెల్లడించారు. ఇప్పటికైనా చెన్నమనేని రమేష్ బాబు తన తప్పును ఒప్పుకుని నియోజకవర్గ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073